RNI: TEL TEL /2019/12836

# అభ్యుదయం

The Pride of Telugu national daily





Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263



పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ బుధవారం 16- 9- 2026 సంపుటి : 6 సంచిక : 218 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00


## టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల ప్రయాణం సంతృప్తిగా సాగింది



2లో

- టీపీసీసీ చీఫ్ పదవిని బాధ్యతగా నిర్వహించా
- సీఎం రేవంత్‌తో ఎలాంటి విభేదాలు లేవు
- మీడియాతో చిట్‌చాట్‌లో మహేశ్‌గౌడ్

## గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసిన కేసీఆర్ దంపతులు..!



2లో

వినాయక చవితి సందర్భంగా బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్( సతీ సమేతంగా ప్రత్యేక పూజలు చేశారు. ఎర్రవెల్లి నివాసంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కేసీఆర్, సతీమణి శోభ పాల్గొన్నారు.

# 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' సదస్సుకు రండి



మిగతా 2లో

- ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆహ్వానం
- ఆగాఖాన్ ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలపై ప్రశంసలు
- సిటీ కాలేజీ, ఉస్మానియా ఆస్పత్రిని పునరుద్ధరించాలని వినతి
- ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5కు సీఎం రేవంత్ ఆహ్వానం.. ఆగాఖాన్ ఫౌండేషన్ కార్యక్రమాలపై ప్రశంసలు

హైదరాబాద్, **అభ్యుదయం**

భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 7 నుంచి నిర్వహించనున్న 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్య, వైద్య, పర్యాటక రంగాల్లో కలిసి పనిచేద్దామని ప్రతిపాదించారు. మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలట?సలో ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5 తండ్రి ఆగాఖాన్-4 మృతి పట్ల సీఎం సంతాపం తెలిపారు. హైదరాబాద్‌తో ఆగాఖాన్ కుటుంబానికి ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆగాఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని సీఎం తెలిపారు. తెలంగాణలో ఫౌండేషన్ తరఫున చేపడుతున్న కార్యక్రమాలను ఆయన కొనియాడారు. తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఆగాఖాన్ ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఫౌండేషన్ సహకారంతో శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకుని ఇటీవలే ప్రారంభించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అంతేకాకుండా ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో పునరుద్ధరించిన కుతుబ్ షాహీ టూంబ్స్ ప్రారంభోత్సవంలో తాము కలిసిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు.

## వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

- నిమజ్జనాలు చేసే చెరువుల వద్ద ఏర్పాట్లు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం
- గణేశ్ ఉత్సవాలపై రేవంత్ రెడ్డి సమీక్ష



2లో

హైదరాబాద్, **అభ్యుదయం:**
వినాయక చవితి ఉత్సవాలను ఎక్కడా చిన్నపాటి అవాంఛనీయ సంఘటనకూ తావులేకుండా, వైభవంగా నిర్వహించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పక్కా ప్రణాళికను సిద్ధం చేసింది. పండుగ వేళ భక్తులకు, మండప నిర్వాహకులకు ఎదురయ్యే క్షేత్రస్థాయి సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు ముఖ్యమంత్రి స్వయంగా రంగంలోకి దిగారు.

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి



తిరుమల, భీమోదయం:

కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం సాయంత్రం ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ రెండు ప్రధాన ఘట్టాలతో తిరుమల గిరులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచికగా, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారి సమక్షంలో పండితుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేశారు. ఈ ధ్వజారోహణం

## రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్ గదుల్లోనే

# సామూహిక దాడి

- ఖాకీల సమక్షంలోనే మూకదాడులు
- అధికార పార్టీ ఆదేశాలతో మా సిబ్బందిపై మఫ్టీ పోలీసులే ఈ దాడికి పాల్పడ్డరు!
- తెలంగాణలో శాంతిభద్రతలు పతనం
- రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విఘాతం
- కాంగ్రెస్ దురాగతాలపై ప్రజాక్షేత్రంలో ప్రజలతో కలిసే తేల్చుకుంటం



హైదరాబాద్,**అభ్యుదయం**

రాష్ట్ర సాధకుడు, రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన ప్రధాన ప్రతిపక్ష నేత నివాసంపై దాడి మొదలుకొని.. రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్ గదుల్లోనే ప్రతిపక్ష నాయకుల వ్యక్తిగత సహాయకులపై ముసుగులతో సామూహిక దాడి వరకు తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా పతనమయ్యాయని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. మంగళవారం దేశ రాజధాని ఢిల్లీ వేదికగా మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశ వైఖరిని,

మిగతా 2లో

# దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ

- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం
- కొత్తగా 2.50 లక్షల నూతన పింఛన్లు
- ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తుల స్వీకరణ




హైదరాబాద్, **అభ్యుదయం**

తెలంగాణలో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్నవారికి శుభవార్త. కొత్త పింఛన్ల పంపిణీకి రేవంత్ సర్కార్ ముహూర్తం ఖారారు చేసింది. దసరా కానుకగా కొత్త పింఛన్లను అందించనుంది. కొత్తగా రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల నూతన పింఛన్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అర్హుల నుంచి దరఖాస్తులు కూడా స్వీకరించింది. లక్షల మంది దరఖాస్తులు చేసుకోగా.. వీరిలో అసలైన అర్హులను ఎంపిక చేయాల్సి ఉంది.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ సేవలు

- ఆరు నెలల్లో మెడికల్ కాలేజీలు, జీజీహెచ్‌లకు విస్తరణ
- ఆరోగ్యశ్రీలో 90 శాతం సర్జరీలు ఉచితం
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

2లో



## .శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి

ద్వారా సకల దేవతలను, అష్టదిక్పాలకులను, సకల జీవరాశులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం సంప్రదాయం. ఈ కార్యక్రమంతో తొమ్మిది రోజుల ఉత్సవాలకు వైభవంగా తెరలేచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని పాటించారు. సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్నారు. సీఎం వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రహ్మణి ఉన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ముందుగా బేడి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత పట్టువస్త్రాలను తలపై ఉంచుకుని, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారికి వస్త్రాలు సమర్పించారు

. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి అర్చకస్వాములు వేదాశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట

టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇతర నేతలు, అధికారులు ఉన్నారు.

## గణనాధుడికి ప్రత్యేక పూజలు చేసిన కేసీఆర్ దంపతులు..!

బీఆర్ఎస్ అధినేత కేసీఆం సతీ సమేతంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఎర్రవెల్లి నివాసంలో మంగళవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కేసీఆర్, సతీమణి శోభ పాల్గొన్నారు. మట్టి వినాయకుడికి పూజలు చేసి.. తెలంగాణ ప్రజానీకం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి కేటీఆర్ కుమారుడు హిమాన్షు కూడా హాజరయ్యారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా తెలంగాణ ప్రజలకు, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నాలు తొలగించి, విజయాలను అందించే దైవంగా, వినాయకుణ్ణి హిందూ సమాజం కొలుచుకుంటుందని అన్నారు.ఋఎఙఖఅస్త్రఅం ఠ దైవ పూజలను,

ధార్మిక క్రతువులు విఘ్నేశ్వరుని పూజతో ప్రారంభించడం ద్వారా హిందూ సంప్రదాయాల్లో గణనాయకునికి తొలి ప్రాధాన్యతనిస్తామని కేసీఆర్ తెలిపారు. వాడ వాడలా మండపాలు ఏర్పాటు చేసుకుని తొమ్మిది రోజుల పాటు గణేశ్ నవరాత్రులు జరుపుకుంటూ, పిల్లలు పెద్దలు అత్యంత భక్తి శ్రద్ధలతో వినాయకునికి పూజలు నిర్వహిస్తారని తెలిపారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, వ్యవసాయం తిరిగి గాడినపడి, పాడి పంటలతో తెలంగాణ రైతు కుటుంబాలు సుఖ సంతోషాలతో వర్ధిల్లేలా దీవించాలని కోరుతూ, ఏకదంతుడిని కేసీఆర్ ప్రార్థించారు.

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో అడ్వాన్స్‌డ్ రోబోటిక్ సర్జరీ సేవలు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 15

రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక రోబోటిక్ సర్జరీ సేవలను విస్తరించి, సామాన్య ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 90 శాతం సర్జరీలను ఉచితంగా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.సనత్‌నగర్‌లోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి టీమ్స్ ఆసుపత్రిలో నిర్వహించిన స్టేట్ లెవల్ మల్టీ స్పెషాలిటీ రోబోటిక్ సర్జరీ వర్క్‌షాప్ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన మెడికల్ రోబోటిక్ పరికరాలు, మౌలిక వసతులను పరిశీలించి, వాటి వినియోగంపై వైద్య నిపుణులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య సేవల బలోపేతా నికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

## టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్ల ప్రయాణం సంతృప్తిగా సాగింది

హైదరాబాద్, సెప్టెంబరు 15 : టీపీసీసీ అధ్యక్షుడిగా తన రెండేళ్ల ప్రయాణం ఎంతో ఉత్సాహంగా, సంతృప్తికరంగా సాగిందని మహేశ్ కుమార్‌గౌడ్ వెల్లడించారు. సీఎం రేవంత్‌రెడ్డితో తన వేవ్ లెంగ్త్ సరిగ్గా సరిపోయిందని, తమ మధ్య ఎలాంటి విభేదాలు లేవని ఆయన స్పష్టం చేశారు. పార్టీలో అభిప్రాయ భేదాలు సహజమేనని, ఏవైనా పొరపొచ్చాలు వచ్చినా సాయంత్రానికల్లా సరి చేసుకుంటామని పేర్కొన్నారు. టీపీసీసీ బాధ్యతలు స్వీకరించి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా మంగళవారం సీఎల్పీలో విలేకరులతో నిర్వహించిన చిట్ చాట్‌లో మహేశ్ కుమార్‌గౌడ్ మాట్లాడారు. గడిచిన రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి వరకూ బలోపేతం చేశామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలోని 17 లోక్‌సభ స్థానాలను గెలుచుకుంటామని మహేశ్ కుమార్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో చేపట్టిన కుల సర్వేతో నిజమైన సామాజిక న్యాయం సాకారమైందని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా కూడా కులగణన నిర్వహిస్తుందని చెప్పారు. అలాగే స్థానిక ఎన్నికల్లోనూ బీసీలకు పెద్దపీట వేశామని వివరించారు. మంత్రివర్గం నుంచి బీసీ నేత కొండా సురేఖను తొలగించినప్పుడు బాధ పడ్డానని మహేశ్ కుమార్‌గౌడ్ తెలిపారు. ఏఐసీసీ నిర్ణయం మేరకే ఆమెపై చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారికైనా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇకపై నామినేటెడ్ పదవులు, స్థానిక నియామకాలు, అసెంబ్లీ టికెట్ల కేటాయింపులో డీసీసీ అ?ధ్యక్షులు, మండల అధ్యక్షుల అభిప్రాయాలకే ప్రాధాన్యం ఇస్తామని వెల్లడించారు. ఈ నెలాఖరుకల్లా టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ల నియామకాన్ని పూర్తి చేస్తామని తెలిపారు.టీపీసీసీ చీఫ్‌గా మహేశ్ కుమార్‌గౌడ్ రెండేళ్ల పదవీ కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా గాంధీభవన్‌లో నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, డప్పు వాయిద్యాలతో ఆయనకు స్వాగతం పలికారు. ఇదే సమయంలో మహిళా కాంగ్రెస్ 42వ వ్యవస్థాపక దినోత్సవం కూడా గాంధీభవన్‌లో జరిగింది. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణతో కలిసి మహేశ్‌గౌడ్ కేక్ కట్ చేశారు.

## దసరాకు కొత్త పింఛన్ల పంపిణీ



దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికి అధికారులు నేరుగా వెళ్లనున్నారు. వారికి నిజంగా అర్హత ఉందా.. లేదా అనే వివరాలు పరిశీలించనున్నారు. ఈ నెలాఖరు వరకు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనంతరం వచ్చే నెల తొలివారంలో అర్హులను ఎంపిక చేసి జాబితా సిద్ధం చేయనున్నారు. అర్హులైన వారికి దసరా నుంచి పింఛన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందుకు అవసరమైన బడ్జెట్ కూడా కేటాయించారు. దీంతో అర్హులను ఎంపిక చేయడమే తరువాయి. ఈ నెలలోనే పరిశీలన పూర్తి చేసి పింఛన్ మంజూరు చేయాలని ప్రభుత్వం భావించింది. అయితే క్షేత్రస్థాయి పరిశీలనలో జాప్యం, సర్టిఫికెట్ల జారీలో సమస్యలు తలెత్తడంతో ఆలస్యమైంది. ఆగస్ట్ 9 నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తుండగా.. సెప్టెంబర్ 15వ తేదీ వరకు గడువు పొడిగించింది. అయితే దివ్యాంగులు, డయాలసిస్, ఫైలేరియా, చేనేత, గీత కార్మికులు, వితంతువులు, ఒంటరి మహిళల అర్హతలను నిర్ధారించేందుకు పత్రాలు అవసరం. ఒంటరి మహిళలకు సంబంధించి విడాకుల డాక్యుమెంట్స్, కోర్టు ఉత్తర్వులతో పాటు ఏడాదిగా ఒంటరిగా ఉంటున్నట్లు ధ్రువీకరణ అవసరమవుతుంది. అలాగే వితంతువులు భర్త డెత్ సర్టిఫికేట్ సమర్పించాలి. అయితే భర్త చనిపోయి ఎక్కువకాలం అయితే సర్టిఫికేట్ పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి.ఇక గీత, చేనేత, ఫైలిరియా, దయాలసిస్ వర్గాలకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి ధృవీకరణ పత్రాలు పొందటంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో ధ్రువీకరణ పత్రాల అవసరం లేకుండానే దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. అయితే ఆ తర్వాత ధృవీకరణ సమయంలో పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. అప్పుడే పింఛన్లకు అర్హత సాధిస్తారు. అధికారులో క్షేత్రస్థాయిలో పర్యటించి కుటుంబ పరిస్థితి, ఆదాయం, ఇతర ఆధారాలను పరిశీలించనున్నారు. అనంతరం తుది జాబితా సిద్ధం చేయనున్నారు. ప్రస్తుతం 2.50 లక్షల పింఛన్లకు మాత్రమే ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీంతో అంతమంది అర్హులను మాత్రమే ప్రస్తుతం ఎంపిక చేయనున్నారు. ప్రాధాన్యత వారీగా పూర్తి అర్హతలు ఉన్నవారిని ఎంపిక చేయనున్నారు. దసరా నుంచి కొత్త ఫించన్లను అందనుడటంతో అర్హులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తుది జాబితా సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపనున్నారు. ప్రభుత్వం ఆమోదించాక పింఛన్లను పంపిణీ చేయనున్నారు.

### వినాయక మండపాలకు
## ఉచిత విద్యుత్

ఉత్సవ కమిటీలు, ప్రజాప్రతినిధులు, పోలీసు, మున్సిపల్ ఉన్నతాధికారులతో సచివాలయంలో ప్రత్యేకంగా భేటీ అయిన ఆయన... పండుగ నిర్వహణపై సమగ్ర సమీక్ష జరిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన తెలంగాణలోనే గణేశ్ మండపాలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత విద్యుత్ అందిస్తున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. నిర్వాహకులు అధికారులకు ముందస్తుగా దరఖాస్తు చేసుకుని ఈ ఉచిత విద్యుత్ సదుపాయాన్ని పొందొచ్చని సూచించారు. "స్థానిక పోలీస్ స్టేషన్లలో మండపాల సమాచారం ఇవ్వండి. దానివల్ల ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూసుకోవడమే కాకుండా, మన భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేయడానికి వీలవుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. చెరువుల వద్ద నిమజ్జన ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేస్తూ... "మనం అభివృద్ధి చేస్తున్న చెరువుల వద్ద బతుకమ్మ ఉత్సవాలకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నామో, గణేశ్ నిమజ్జనాలకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పెద్ద క్రేన్లు పెట్టేందుకు వీలుగా చెరువు గట్లు, పరిసరాలను సిద్ధం చేయాలి" అని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి 24 గంటలూ పర్యవేక్షణ ఉండాలని, మున్సిపల్, పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకో వాలని చెప్పారు. "హైదరాబాద్ ప్రశాం తంగా, సురక్షితంగా ఉంటేనే మన రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తాయి, మన పిల్లలకు ఉద్యోగాలు వస్తాయి. అందుకే శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి. మండపాల నిర్వాహకులకు ఏ సమస్య వచ్చినా పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది" అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' సదస్సుకు రండి

**మూసీ పునరుజ్జీవంపై ప్రత్యేక దృష్టి**

మూసీ పునరుజ్జీవంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈసీ, మూసీ నదుల సంగమ ప్రదేశం ఆక్రమణలకు గురికావడంతో పాటు కాలుష్య కోరల్లో చిక్కుకుందన్నారు. మూసీ నదిని పునరుజ్జీవింపజేసి నైట్ ఎకానమీని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలోని సిటీ కాలేజ్, ఉస్మానియా ఆస్పత్రి భవనాల పునరుద్ధరణలో ఆగాఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని సీఎం కోరారు. 30 వేల ఎకరాల్లో భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పగా.. దీనిపై ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5 ఆసక్తి కనబరిచారు. ఫ్యూచర్ సిటీని ఎక్కడ నిర్మిస్తున్నారని ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కాగా, 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా ప్రస్తుతం 2.5 శాతం ఉందని, దానిని 10శాతానికి పెంచుతామని అన్నారు. ఇందులో భాగంగా డిసెంబరు 7 నుంచి మూడు రోజుల పాటు భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్




సమ్మిట్'ను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

**విద్య, పర్యాటక రంగాల్లో సహకారంపై చర్చ**

ఇటీవల బ్రిటన్, అమెరికా పర్యటనల్లో వివిధ ప్రపంచ స్థాయి యూనివర్సిటీలతో తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాల గురించి సీఎం సలహాదారు రామకృష్ణారావు.. ప్రిన్స్ రహీమ్ ఆగాఖాన్-5కు వివరించారు. హార్వర్డ్ యూనివర్సిటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినట?సతోపాటు ఇతర యూనివర్సిటీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించడానికి అంగీకరించాయన్నారు. ఫ్యూచర్ సిటీలో ఆగాఖాన్ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి యోగితా రాణా కోరారు. పర్యాటక రంగంలో ఆగాఖాన్ ఫౌండేషన్ పాత్రను ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణీ ప్రసాద్ గుర్తు చేశారు. భవిష్యత్తులో మరింత సహకారం అందించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, పలువురు ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఆగాఖాన్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రక్షణ కల్పించాల్సిన పోలీస్ స్టేషన్ గదుల్లోనే సామూహిక దాడి

పోలీసు యంత్రాంగం పక్షపాత పోకడలను తీవ్రస్థాయిలో ఎండగట్టారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ప్రత్యర్థులపై రాజకీయ కక్షసాధింపులకు పాల్పడుతూ, ఖాకీల సమక్షంలోనే మూకదాడులను ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు.

**నిరసనకారులను వదిలి మమ్మల్ని అదుపులోకి**

కేసీఆర్ నివాసంపై జరిగిన దాడిని అడ్డుకునేందుకు తాము అకడికి చేరుకుంటే, నిరసనకారులను నిలువరించాల్సిన పోలీసులు తమనే అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారని కేటీఆర్ గుర్తుచేశారు. రక్షణ కల్పించాల్సిన స్టేషన్ ప్రాంగణంలోనే తమపై కూడా దాడికి యత్నించారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నించే గొంతులను అణచివేయడమే లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, శాంతిభద్రతల పరిరక్షణను గాలికొదిలేసి ప్రతిపక్షాన్ని భయభ్రాంతులకు గురిచే యడమే ఎజెండాగా పెట్టుకున్నదని దుయ్యబట్టారు.

**పథకం ప్రకారమే మహేశ్, మహేందర్‌లపై దాడి**

తాజాగా సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో తన పీఆర్వో మహేశ్ ముదిరాజ్, పీఏ మహేందర్‌రెడ్డిపై జరిగిన దాడి అత్యంత దుర్మార్గమైన పరిణామమని కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. విచారణ పేరుతో వారిని ఉదయం 10 గంటలకే స్టేషన్‌కు పిలిపించి, హైకోర్టు ఉత్తర్వులు ఉన్నా కావాలనే రాత్రి వరకు కూర్చోబెట్టి, దాదాపు 15 మందితో పోలీస్‌స్టేషన్ ఇంటరాగేషన్ గదిలోనే పథకం ప్రకారం మూకుమ్మడి దాడికి పాల్పడ్డారని విమర్శించారు. స్టేషన్ లోపలే మాసులు ధరించిన దుండగులు చొరబడి దాడులు చేస్తుంటే అసలు చట్టబద్ధ పాలన ఎకడుందని నిలదీశారు.

**కాంగ్రెస్ గూండాలా.. మఫ్టీలో పోలీసులా?**

నిన్న పోలీస్ స్టేషన్‌లో తన సిబ్బందిపై విరుచుకుపడింది కాంగ్రెస్ గూండాలా.. లేక మఫ్టీలో ఉన్న పోలీసులా? అనేది తక్షణమే తేలాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అధికార పార్టీ పెద్దల ఆదేశాలతో పోలీసులే మఫ్టీ దుస్తుల్లో ఈ అకృత్యానికి పాల్పడ్డారనే బలమైన అనుమానాలు వ్యక్తమవుతున్నాయని చెప్పారు. స్టేషన్ లోపల, వెలుపల ఉన్న సీసీటీవీ ఫుటేజీలను బయటపెట్టి, సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించి దాడి వెనుక ఉన్న సూత్రధారులను సమాజం ముందు నిలబెట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో పోలీస్ శాఖ అధికార కాంగ్రెస్ పార్టీకి అనుబంధ విభాగంలా, సాధారణ కార్యకర్తల కంటే దారుణంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు.

అభ్యుదయం
The Pride of Telugu national daily
బుధవారం 16 -9-2026

# సుద్దాలకు 'తెలంగాణ తెలుగు తేజం' పురస్కారం

## సుద్దాల అశోక్ తేజకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం - ఈనెల 22న కరీంనగర్‌లో పురస్కారం ప్రదానం



హైదారాబాద్, సెప్టెంబర్ 12 తెలుగు సాహిత్య రంగంలో ప్రముఖ కవి, జాతీయ స్థాయి సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజకు మరో ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కింది. బుర్ర నర్సమ్మ-లింగారెడ్డి స్మారక తెలంగాణ తెలుగు తేజం సాహిత్య పురస్కారం-2026కు ఆయనను ఎంపిక చేశారు. తెలుగు భాషా సంరక్షణ సంఘం-తెలంగాణ సాహితీ సంస్థ ఏటా ప్రదానం చేస్తున్న ఈ రాష్ట్ర స్థాయి పురస్కారానికి ఈసారి సుద్దాల అశోక్ తేజను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. పురస్కార కమిటీ ఛైర్మన్, అవార్డు వ్యవస్థాపకుడు కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్‌రెడ్డి, తెలుగు భాషా సంరక్షణ సంఘం-తెలంగాణ సాహితీ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు దాస్యం సేనాధిపతి శుక్రవారం ఈ విషయాన్ని ప్రకటించారు.

తెలుగు భాష, సాహిత్యానికి విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి గౌరవించాలనే ఉద్దేశంతో తెలంగాణ తెలుగు తేజం పురస్కారాన్ని ఏటా అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కవిగా, సినీ గేయ రచయితగా సుద్దాల అశోక్ తేజ తెలుగు భాషకు విశిష్టమైన సేవలు అందిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. ముఖ్యంగా తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సామాజిక జీవనాన్ని ప్రతిబింబించే సాహిత్య, సినీ రచనలతో ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది. తెలంగాణ తెలుగు తేజం సాహిత్య పురస్కార ప్రదానోత్సవాన్ని ఈ నెల 22వ తేదీన కరీంనగర్‌లో నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సుద్దాల అశోక్ తేజకు పురస్కారాన్ని అందజేయనున్నారు.

తెలుగు భాషకు తెలంగాణ మట్టిబిడ్డలు అందించిన అమూల్యమైన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్లు పురస్కార కమిటీ ప్రతినిధులు తెలిపారు. భాషా పరిరక్షణ, సాహిత్య అభివృద్ధికి కృషి చేస్తున్న రచయితలు, కవులు, సాహితీవేత్తలను ప్రోత్సహించడంలో భాగంగా ఈ పురస్కారాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు. సుద్దాల అశోక్ తేజ తెలుగు సాహిత్యంతో పాటు సినీ గేయ రచయితగా కూడా తనదైన ముద్ర వేశారు. సామాజిక అంశాలు, తెలంగాణ జీవన విధానం, ప్రజల భావోద్వేగాలను ప్రతిబింబించే అనేక రచనలకు ఆయన కలం అందించారు. ఆయన సాహిత్య, సినీ ప్రస్థానాన్ని గుర్తిస్తూ తెలంగాణ తెలుగు తేజం పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కరీంనగర్‌లో ఈ నెల 22వ తేదీన జరగనున్న పురస్కార ప్రదానోత్సవంతో సుద్దాల అశోక్ తేజకు ఈ గౌరవం అధికారికంగా అందనుంది. ఈ కార్యక్రమానికి సాహితీవేత్తలు, భాషాభిమానులు, సాంస్కృతిక రంగానికి చెందిన ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉంది.

# ఇంజనీర్ల ఆలోచనలు... దేశ ప్రగతికి పునాదులు

### -ఏపీసీపీడీసిఎల్ సీఎండీ పుల్లారెడ్డి

విజయవాడ, సెప్టెంబర్ 15భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను విజయవాడలోని ఏపీసీపీడీసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎండీ పుల్లారెడ్డి, మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. విద్యుత్ రంగంలో ఇంజనీర్లు అందిస్తున్న సేవల విషయంలో విద్యుత్ సరఫరా, నాణ్యమైన సేవలు, సాంకేతిక అభివృద్ధి, విద్యుత్ వ్యవస్థ ఆధునీకరణలో ఇంజనీర్ల పాత్ర కీలకమని పేర్కొన్నారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నూతన ఆవిష్కరణలను స్వీకరిస్తూ విద్యుత్ రంగాన్ని మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు విద్యుత్ భద్రత, సరఫరా నాణ్యత, అంతరాయాల నివారణకు ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని సూచించారు.సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య క్రమశిక్షణ, నిజాయితీ, సాంకేతిక నైపుణ్యం, దేశ సేవా స్ఫూర్తి ప్రతి ఇంజనీర్‌కు ఆదర్శమని పేర్కొన్నారు."ఇంజనీర్ల ఆలోచనలు ? దేశ ప్రగతికి పునాదులు" అనే స్ఫూర్తితో విద్యుత్ రంగ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వన సంరక్షణ సమితిలో జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరపాలి

ఏలూరు, సెప్టెంబరు 15
చింతలపూడి నియోజకవర్గం లింగపాలెం గ్రామం లో వన సంరక్షణ సమితిలో జరిగిన అక్రమాలపై న్యాయ విచారణ జరిపి వి ఎస్ ఎస్ సభ్యులకు న్యాయం చేయాలని అఖిల భారత రైతుకూలి సంఘం,,సి పి ఐ ఎమ్ ఎల్ న్యూ దేమోక్రసి ఆద్వర్యం లో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరిగింది, ఈ ధర్నాలో సి ఐ ఎమ్ ఎల్ న్యూ దేమోక్రసి నాయకులు తలారి ప్రకాష్, చేబతిన వెంకటరత్నం తో బస్తు వేములపల్లి వి ఎస్ ఎస్ సభ్యులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి 'ఆళ్ల నాని' మృతి.

## గుండెపోటుతో విశాఖలో కన్నుమూత.



ఏలూరు, సెప్టెంబర్ 15 మాజీ మంత్రి 'ఆళ్ల నాని' గుండెపోటుతో కన్నుమూసారు. జగన్ ప్రభుత్వంలో కీలక బాధ్యతలు చేపట్టిన ఆళ్ల నాని, తొలుత కాంగ్రెస్ ఎమ్మెల్యేగా.. ఆ తర్వాత వైఎస్ జగన్ హయాంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా, డిప్యూటీ సీఎంగా సేవలు అందించారు. వైఎస్‌రాజశేఖరరెడ్డి హయాంలో యువజన కాంగ్రెస్ నాయకునిగా కొనసాగిన నాని మూడు సార్లు ఎమ్మెల్యేగా కొనసాగారు. 2024 ఎన్నికల్లో వైసీపీ ఓటమి అనంతరం పార్టీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన ఇటీవలే టీడీపీలో చేరారు. ఆళ్ల నాని మృతితో ఏలూరులో విషాదం నెలకొంది. నాని పార్థీవదేహాన్ని విశాఖపట్నం నుండి ఏలూరు తీసుకొచ్చి ఏలూరులో అంత్యక్రియలు జరపనున్నారు.

# ఇంజనీర్ల సేవలు దేశ నిర్మాణంలో అత్యంత కీలకం

### ఇంజనీర్స్ డే సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు శుభాకాంక్షలు




అమరావతి, సెప్టెంబర్ 15 ఇంజనీర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహోన్నత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన దేశానికి, అందించిన సేవలను స్మరించుకోవాలని మంత్రి పేర్కొన్నారు. దేశ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యం, క్రమశిక్షణ, నిబద్ధతతో ఇంజనీర్లు దేశ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో గతంలో నిలిచిపోయిన సాగునీటి ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

పోలవరం, వెలిగొండ, పోలవరం ఎడమ కాలువ, హంద్రీ-నీవా వంటి దశాబ్దాల కలల ప్రాజెక్టుల పురోగతిలో ఇంజనీర్ల కృషి ప్రశంసనీయమని అన్నారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చూపిన క్రమశిక్షణ, నిబద్ధత, సాంకేతిక నైపుణ్యం నేటి ఇంజనీర్లకు ఆదర్శమని మంత్రి పేర్కొన్నారు. ఆయన స్ఫూర్తితో ఇంజనీర్లు సాంకేతికతను ప్రజా ప్రయోజనాలకు మరింత విస్తృతంగా వినియోగించాలని ఆకాంక్షించారు. ఇంజనీర్ల విజ్ఞానం రాష్ట్ర ప్రగతికి బలమని, వారి నైపుణ్యం జలవనరుల అభివృద్ధికి వెన్నెముక వంటిదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, సాగునీరు, తాగునీరు అందించేందుకు ఇంజనీర్లు మరింత అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు. ఇంజనీర్స్ డే సందర్భంగా రాష్ట్రంలోని ఇంజనీర్లందరికీ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి సేవలు రాష్ట్రాభివృద్ధికి మరింతగా దోహదపడాలని మంత్రి నిమ్మల రామానాయుడు ఆకాంక్షించారు.

## అక్రమ సస్పెన్షన్ ను తక్షణమే రద్దు చేయాలి

### ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా

ఏలూరు, సెప్టెంబర్ 15 జంగారెడ్డిగూడెం ఆర్టిసి డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ బి రామారావు అక్రమ సస్పెన్షన్ ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు రీజినల్ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద మంగళవారం నాడు ధర్నా జరిగింది. ఆర్టీసీ డ్రైవర్ కు సంబంధం లేకపోయినా తొమ్మిది రోజుల క్రితం జంగారెడ్డిగూడెం డిపోలో పనిచేస్తున్న డ్రైవర్ రామారావుని సస్పెండ్ చేయటం సరైనది కాదని ఎంప్లాయిస్ యూనియన్ విజయవాడ జోనల్ సెక్రెటరీ వై శ్రీనివాసరావు పేర్కొన్నారు. 1/2019 సెల్యులర్ ఉన్నప్పటికీ దాన్ని అమలు చేయకుండా ఆర్టీసీ అధికారులు రామారావుని సస్పెండ్ చేయడం చాలా దారుణమని ఆయన పేర్కొన్నారు, ఆర్టీసీ ఉన్నత అధికారులు తక్షణం స్పందించి రామారావు సస్పెన్షన్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సస్పెన్షన్ ఆర్డర్ను రద్దు చేయకపోతే ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. ధర్నా కార్యక్రమానికి ఎంప్లాయిస్ యూనియన్ ఏలూరు రీజినల్ అధ్యక్షులు కొలుసు వీర రాఘవులు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి బి రాంబాబు, జంగారెడ్డి గూడెం సెక్రెటరీ కె ఎన్ ఎం రావు, నూజివీడు సెక్రెటరీ ఈ వి కుమార్ ఏలూరు సెక్రెటరీ డి ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. ఆర్టీసీ ఏలూరు రీజినల్ డి పి టి ఓ షబ్బం కు యూనియన్ నాయకులు వినతి పత్రం సమర్పించి, రామారావు సస్పెన్షన్ రద్దు చేయమని కోరారు.

డి పి టి ఓ మాట్లాడుతూ రామారావుని రిమూవ్ చేస్తామని చెప్పారని నాయకులు తెలిపారు. సస్పెన్షన్ రద్దు చేయకుండా రిమూవ్ చేస్తే బుధవారం నుండి కలెక్టర్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడతామని నాయకులు డి పి టి ఓ కి తెలిపారు.ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం కపర్థి భవన్ నుండి ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు ప్రదర్శనగా గ్యారేజ్ మీదుగా జిల్లా పరిషత్ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు సాగింది.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు పట్టువస్త్రాల సమర్పణ

### రేపు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం



అమరావతి, సెప్టెంబర్ 15: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుని, రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. మంగళవారం సాయంత్రం 5.30 గంటలకు తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వర వ్యవసాయ కళాశాల మైదానంలోని హెలిప్యాడ్‌కు చేరుకుని, అక్కడి నుంచి రోడ్డు మార్గాన తిరుమలకు సాయంత్రం 6.20 గంటలకు శ్రీ గాయత్రీ నిలయానికి చేరుకుంటారు. రాత్రి 7.40 గంటలకు బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం రాత్రి 7.55 గంటల నుంచి 9.15 గంటల వరకు వేంకటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించి, స్వామి వారిని దర్శించుకుంటారు. దర్శనం అనంతరం గాయత్రీ నిలయానికి చేరుకుని రాత్రి బస చేస్తారు.

## తిరుమలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

బుధవారం ఉదయం 8.40 గంటలకు వీఐపీ క్యూ కాంప్లెక్స్-1లోని 17వ కంపార్ట్‌మెంట్‌లో ఏర్పాటు చేసిన యాత్రికుల అనుభవ కేంద్రాన్ని ప్రారంభిస్తారు. 9.15 గంటలకు గోగర్భం డ్యామ్ సర్కిల్ వద్ద ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభిస్తారు. 9.35 గంటలకు ఎస్వీ మ్యూజియాన్ని ప్రారంభిస్తారు. అనంతరం అధికారులతో సమావేశమవుతారు. తిరుమలలో కార్యక్రమాలను ముగించుకుని బుధవారం మధ్యాహ్నం 02.00 గంటలకు అమరావతి చేరుకుంటారు.

## విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి

### దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయం--మంత్రి సత్యకుమార్ యాదవ్



భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఘన నివాళు లర్పించారు. ఇంజినీరింగ్ రంగానికి, దేశ నిర్మాణానికి ఆయన చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఇంజనీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకంఇంజినీర్ల విజ్ఞానం, కొత్త ఆలోచనలు, అంకితభావం దేశ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని మంత్రి అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకంసర్ ఎం. విశ్వేశ్వరయ్య చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ పురోగతికి ఇంజినీర్లు మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.

## 'ఢీ-10' డ్యాన్స్ షో విన్నర్ రాజు అరెస్ట్

హైదారాబాద్, సెప్టెంబర్ 12 తెలుగు రాష్ట్రాల్లో గుర్తింపు పొందిన 'ఢీ-10' డ్యాన్స్ షో విజేత రాజును హైదరాబాద్ మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. లైంగిక వేధింపులకు పాల్పడటమే కాకుండా సినిమా అవకాశాలు ఇప్పిస్తానని చెప్పి మోసం చేశాడని ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు ఈ చర్యలు తీసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్ విధించింది. వివరాల్లోకి వెళితే.. ఓ యువతి ఈ నెల 9న మియాపూర్ పోలీసులకు రాజుపై ఫిర్యాదు చేసింది. తనను లైంగికంగా వేధించాడని, సినీ రంగంలో అవకాశాల పేరుతో వంచించాడని ఫిర్యాదులో పేర్కొంది. దీని ఆధారంగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఆరోపణలకు సంబంధించి ప్రాథమిక ఆధారాలు లభించడంతో రాజును అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, రాజు అరెస్ట్ విషయాన్ని పోలీసులు ఇన్ని రోజులు గోప్యంగా ఉంచినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ వార్త బయటకు రావడంతో చర్చనీయాంశంగా మారింది.

# నిర్మాణ అనుమతులు ప్రదర్శించాల్సిందే..

## తెలంగాణ హైకోర్టు ఆదేశాలు

**-నిర్మాణ స్థలాల్లో బిల్డింగ్ పర్మిషన్లు స్పష్టంగా ప్రదర్శించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి**

**మంజూరైన ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే తనిఖీలు నిర్వహించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.**

అభ్యుదయం – హైదరాబాద్: నిర్మాణ అనుమతులు, ఆమోదిత నిర్మాణ ప్రణాళికల విషయంలో తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ల కమిషనర్లు తమ పరిధిలోని నిర్మాణ స్థలాల్లో భవన నిర్మాణ అనుమతులను స్పష్టంగా ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించింది.

నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించి, మంజూరైన అనుమతులు, శాంక్షన్ చేసిన ప్లాన్‌కు అనుగుణంగానే నిర్మాణం జరుగుతోందా లేదా పరిశీలించాలని కోర్టు సూచించింది. అనుమతించిన ప్లాన్‌కు భిన్నంగా నిర్మాణం చేపడుతున్నట్లు గుర్తిస్తే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

నిర్మాణ అనుమతులు ప్రదర్శించని సందర్భాల్లో కొనసాగుతున్న నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేసే చర్యలు తీసుకునే అవకాశం ఉందని హైకోర్టు ఆదేశాలు స్పష్టం చేస్తున్నాయి.

ఈ నేపథ్యంలో ఇల్లు, అపార్ట్‌మెంట్ లేదా నిర్మాణంలో ఉన్న ప్రాపర్టీ కొనుగోలు చేసేవారు బిల్డింగ్ పర్మిషన్, శాంక్షన్ చేసిన ప్లాన్, సంబంధిత




అనుమతులు పరిశీలించడంతో పాటు, వాస్తవ నిర్మాణం ఆమోదిత ప్లాన్‌కు అనుగుణంగా ఉందో లేదో నిర్ధారించుకోవడం అవసరం. అయితే నిర్మాణ స్థలంలో అనుమతి ప్రదర్శించకపోవడం ఒక్కటే కారణంగా ఆ ఆస్తి చట్టవిరుద్ధమైనదని భావించరాదు.

---

## స్వయంగా మట్టి వినాయక విగ్రహాల తయారీ.. ఉచితంగా పంపిణీ



సిద్దిపేట, సెప్టెంబర్ 15

పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా నంగునూరు మండల కేంద్రంలోని భవానీనగర్--నల్లపోచమ్మ రోడ్డులో సాదుల రాజు గత ఐదు సంవత్సరాలుగా స్వయంగా మట్టి వినాయక విగ్రహాలను తయారు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగా ఈ ఏడాది కూడా మట్టి వినాయక విగ్రహాల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మట్టి వినాయక విగ్రహాలను ఉపయోగించడం వల్ల పర్యావరణానికి హాని కలగకుండా ఉండటంతో పాటు చెరువులు, నీటి వనరులు కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు. ప్రజలు మట్టి విగ్రహాలను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజగోపాల్‌పేట ఎస్ఐ వివేక్ హాజరయ్యారు. అలాగే ఏఎంసీ వైస్ చైర్మన్ సాదుల పవన్‌కుమార్, సర్పంచ్ బాలపోచయ్య, ఉపసర్పంచ్ శ్రీధర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, కోల రమేష్‌గౌడ్, మహేందర్‌గౌడ్, రజినీకర్‌రెడ్డి, దాసరి రవి, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సిద్ధేశ్వర్‌గౌడ్‌తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బెజ్జంకి బాలయ్య కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేత.



చిన్నకోడూర్ సెప్టెంబర్ 15 ఎ

చిన్నకోడూరు మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు బెజ్జంకి బాలయ్య కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన చిన్నకోడూరు మండల భవన నిర్మాణ కార్మిక యూనియన్. తేదీ23-05-2020 నుండి తేదీ 15-09-2026 వరకు 52 మంది కార్మికులకు పదివేల చొప్పున ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది భవన నిర్మాణ కార్మికులు 55 సంవత్సరాలు నిన్న కార్మికునికి 5000 రూపాయలు పింఛన్ ఇవ్వాలని మరి ప్రభుత్వం హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని మా పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని నిన్ను లేని కార్మికులకు ఇండ్లు అందజేయాలని రైతులెంతో కార్మికులంతే మరి రైతులకు ఏ విధంగా చూస్తుందో భవన కార్మికుల అదేవిధంగా అందజేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం

ఇట్టి కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక యూనియన్ అధ్యక్షులు చేరుకు నారాయణ- ఈ రవి- మహంకాళి ఎల్లం- కే రాజు-- కే పరశురాములు-- బి లింగం- పి రమేష్-- కే లింగయ్య - సిహెచ్ పరశురాములు- ఆర్ నరసయ్య- బి మల్లేశం-- జేరిపోతు శంకరయ్య- గ్రామాల మేడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రాజయ్య గ్రామ కమిటీ సభ్యులు గ్రామాల నుంచి వచ్చిన అధ్యక్షులు- కే శ్రీనివాస్- మనోహర్- బి చంద్రయ్య- జి రాజు- ఎం యాదగిరి- టి లక్ష్మణ్ రాజు నరసయ్య పాల్గొన్నారు.

## ఇంజనీర్ల సేవలు దేశ అభివృద్ధికి కీలకం

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి
- మోక్షగుండం విశ్వేశ్వరయ్యకు ఘన నివాళులు..
- జడ్పీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తా





హన్మకొండ సెప్టెంబర్ 15 ఇంజనీర్ల సేవలు దేశ అభివృద్ధిలో అత్యంత కీలకమని, ప్రజల అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన మౌలిక వసతుల కల్పనలో ఇంజనీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు.ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా ప్రజాప్రతినిధుల కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని పాల్గొన్నారు. స్థానిక ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి భారతదేశ ప్రఖ్యాత ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ నిర్మాణంలో అందించిన సేవలు, ఇంజనీరింగ్ రంగానికి చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యాలు, ఇతర మౌలిక వసతులు అందించడంలో ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని సూచించారు.హనుమకొండ జిల్లా ప్రజాప్రతినిధుల కార్యాలయ పరిధిలోని జడ్పీ కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరుకున్న నేపథ్యంలో నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గారిని కోరారు.జడ్పీ కార్యాలయ నూతన భవన నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వశీ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, నిధులు కేటాయించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. శిథిలావస్థకు చేరుకున్న భవనం స్థానంలో ఆధునిక సౌకర్యాలతో నూతన కార్యాలయ భవనం ఏర్పాటు చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.వచ్చే నెలలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హనుమకొండ జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, చారిత్రక ఆర్ట్స్ కాలేజ్‌తో పాటు కాకతీయ యూనివర్సిటీ అభివృద్ధికి కూడా అవసరమైన నిధులు కేటాయించేలా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.వరంగల్ నగరానికి విద్యా, సాంస్కృతిక, చారిత్రక ప్రాధాన్యతను మరింత పెంచే విధంగా ఆర్ట్స్ కాలేజ్, కాకతీయ యూనివర్సిటీలలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని అన్నారు. విద్యా సంస్థలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.జిల్లా అభివృద్ధికి సంబంధించిన ప్రతి అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే నాయిని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఇ.వి శ్రీనివాస్ రావు, స్థానిక ఇంజనీరింగ్ విభాగాల అధికారులు, ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల కంటి వెలుగుకు క్యాంపు ను ప్రారంభించిన జిల్లా వైద్యాధికారి గోపాలరావు



గోవిందరావుపేట, సెప్టెంబర్ 15 మండల పరిధి చల్వాయి లో మంగళవారం జిల్లా వైద్యశాఖ అధికారి గోపాలరావు కంటి వెలుగు క్యాంపులో నిర్వహించడం జరిగింది,కమీషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ ఆదేశాల మేరకు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా చల్వాయి గ్రామంలోని తెలంగాణ ప్రభుత్వ బాలికల మోడల్ స్కూల్లో కంటి పరీక్షల శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లా వ్యాప్తంగా 29,512 మంది బాలబాలికలకు (14,604 మంది బాలురు, 14,908 మంది బాలికలు) ఆరు ఆర్‌బీఎస్‌కే బృందాల ద్వారా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు.విటమిన్-ఎ కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల కంటి చూపు మెరుగుపడుతుందని, క్యారెట్, గుడ్లు, పాలు, ఆకుకూరలు, పసుపు రంగు పండ్లను ఎక్కువగా తీసుకుంటే వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని విద్యార్థులకు సూచించారు.

ఈరోజు 250 మంది విద్యార్థినిలకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ నాగఅనేష్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి సంపత్, ఆర్‌బీఎస్‌కే డాక్టర్లు శ్రీనివాస్, జయప్రద, ఆప్తాల్మిక్ ఆఫీసర్ తిరుపతి, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ రామ్ చందర్, ఆర్‌బీఎస్‌కే టీం సభ్యులు పాల్గొన్నారు.

## లింగంపల్లి గురుకుల భవన నిర్మాణానికి భూమి పూజ



సంగారెడ్డి సెప్టెంబర్ 15 – మునిపల్లి మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల నిర్మాణానికి సీఎస్ఆర్ నిధులతో తొషిబా కంపెనీ యజామాన్యం రూ. 10కోట్లను మంజూరు చేసింది. ఈ మేరకు మంగళవారం భూమి పూజ చేసి పనులను ప్రజాప్రతినిధులు, కంపెనీ ప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో గత ఏడాది కూలి పోయిందని, అందుకు తమవంతుగా భవన నిర్మాణం కోసం రూ.10కోట్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తోషిబా కంపెనీ జీఎం రామకృష్ణ, మాజీ జడ్పీటీసీ అసద్ పటేల్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, రాయికోడ్ ఏఎంసీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్ కుమార్, మండల నాయకులు మసూద్ పటేల్, నాగేష్, తోషిబా సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాస యాదగిరి కుటుంబన్ని పరమర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ లు దేవులపల్లి యాదగిరిమీసం మహేందర్ యాదవ్



సిద్దిపేట సెప్టెంబర్ 15 ఇటీవల అనారోగ్యం తో మరణించిన నారాయణరావ్ పేట గ్రామ మాజీ సర్పంచ్ మాస యాదగిరి కుటుంబాన్ని నంగునూర్, చిన్నకోడూరుల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దేవులపల్లి యాదగిరి, మీసం మహేందర్ లు నారాయణ రావ్ పేట గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పరామర్శించరు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మైనంపల్లీ హన్మంత రావ్ ఫోన్ ద్వారా బాధిత కుటుంబానీకి పరామర్శిస్తూ మనో ధైర్యాన్ని కల్పిస్తూ తొందరలోనే వారి కుటుంబాన్ని కలిసి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

సేవగుణం గల యాదగిరి లాంటి వ్యక్తులు ఈ రోజులలో చాలా అరుదు గా ఉంటారు అనునిత్యం గ్రామ అభివృద్ధి కోరుకునే నాయకున్ని గ్రామం కొలిపోవడం నిజంగా దురదృష్టకరం అని అన్నారు.

సహాయం చేయడమే తప్ప తిరిగి ఎలాంటి సహాయం ఆశించని ఆ వ్యక్తి కుటుంబనికి, గ్రామం మొత్తం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు.

కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బిట్ల శ్రీనివాస్, గుండుకాడి నరేష్, బిట్ల కైలాష్, బ్యాగారి పర్శయ్య, బింగి బాల్రాజు, నవీన్,దాసరి ఎల్లయ్య,యాదవ రెడ్డి, కోలన్ పాక శ్రీనివాస్ రెడ్డి, నారాయణ రెడ్డి, గంగుల రవి,భాస్వరాజు రాములు, పంగ రాజశేఖరరెడ్డి,
మైసయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవమే రాణి రుద్రమ రెడ్డి.

**చరిత్రను వక్రీకరించి జాతీయవాదుల త్యాగాలను మరుగునపెట్టే కుట్రలను బీజేపీ సహించదు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి**







నర్సంపేట :- నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ప్రింట్ ఌ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరుపురాని, మరుగునపరచలేని చారిత్రక ఘట్టమని, నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన రోజును తెలంగాణ విమోచన దినోత్సవంగా గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని, సెప్టెంబర్ 17ను 'విలీన దినం', 'ప్రజా పాలన దినం' అంటూ పేర్లు మార్చినంత మాత్రాన చరిత్ర మారదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం చారిత్రక దినోత్సవం అసలు స్ఫూర్తిని మరుగునపరచడం ప్రజా పాలన కాదని అది చరిత్రపై రాజకీయ ప్రయోగం అని అన్నారు.

సెప్టెంబర్ 17ను అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని సెప్టెంబర్ 17 చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం, ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టిపడేయడం మానుకోవాలని అన్నారు.

అనంతరం బీజేపీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటి కావని, వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి, అంతిమ లక్ష్యాలు వేర్వేరని, 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన వాస్తవాన్ని ఎవరూ చెరిపివేయలేరని, సెప్టెంబర్ 17 తరువాత కూడా కమ్యూనిస్టు సాయుధ పోరాటం కొనసాగిందని, 1950-51లో కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు స్టాలిన్‌తో చర్చలు జరిపిన అంశాలు చరిత్రలో ఉన్నాయని, తమకు అనుకూలమైన చరిత్రను మాత్రమే చెప్పి, అసౌకర్యంగా ఉన్న చరిత్రను పాతిపెట్టే రోజులు పోయాయని అన్నారు, హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండింటి చరిత్రను వేర్వేరుగా, వాస్తవ ఆధారాలతో పాఠ్యాంశాల్లో చేర్చాలని, పరకాల, బైరాన్‌పల్లి వంటి చారిత్రక ఘటనలు, నిజాం నిరంకుశత్వం, రజాకార్ల దమనకాండను నేటి తరానికి తెలియజేయాలని అన్నారు, నిజాం రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను అధికారికంగా స్మరించాలని, తెలంగాణ విమోచన చరిత్ర ఎవరి సొత్తూ కాదని, అది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ చరిత్ర అని, చరిత్రను చరిత్రగానే చెప్పాలని, రాజకీయ రంగులు పులమకూడదని, సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే అని రాణా ప్రతాప్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీలో ఫ్లోర్ లీడర్ 28వ వార్డ్ కౌన్సిలర్ జూలూరి రోజా రాణి, రాష్ట్ర కౌన్సిల్ మెంబెర్ వడ్డేపల్లి నరసింహ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచేందర్ రెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు గడ్డం ఆంజనేయులు, మాజీ మండల అధ్యక్షులు అబోతు రాజు యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా రూరల్ అధ్యక్షులు అంబేద్కర్, నల్లబెల్లి అధ్యక్షులు తడక వినయ్ గౌడ్, చెన్నరావుపేట అధ్యక్షులు శేఖర్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ గౌడ్, ఎర్ర రాజు, బీజేపీ పట్టణ నాయకులు విజయ్ సింగ్, కాసుల నాగేంద్ర బాబు, అల్లం నిఖిల్, ముత్యాల శ్రీనివాస్, సామల ప్రవీణ్ కుమార్, నూనె రంజిత్,అజీమ్, అనిల్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విమోచన దినోత్సవమే.....

**చరిత్రను వక్రీకరించి జాతీయవాదుల త్యాగాలను మరుగునపెట్టే కుట్రలను బీజేపీ సహించదు.**
**బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు.**

వరంగల్ జిల్లా :- సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మరుపురాని, మరుగునపరచలేని చారిత్రక ఘట్టమని, ఆ రోజు నిజాం నిరంకుశ పాలన నుంచి హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిన చారిత్రక సందర్భాన్ని "తెలంగాణ విమోచన దినోత్సవం"గా గౌరవించడం ప్రతి తెలంగాణ బిడ్డ బాధ్యత అని జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు సూచనలతో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అధ్యక్షతన వరంగల్ చౌరస్తా కె.కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ప్రింట్ ఌ ఎలక్ట్రానిక్ మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు.



ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, జలగం రంజిత్ రావు, కుసుమ సతీష్, సిద్ధం నరేష్ హాజరైనారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం రెండూ ఒకటే కావని, వాటి లక్ష్యాలు, రాజకీయ నేపథ్యం, కాలపరిమితి, అంతిమ లక్ష్యాలు వేర్వేరని స్పష్టం చేశారు.

హైదరాబాద్ నిజాం నిరంకుశ పాలన నుంచి భారతదేశంలో విలీనం కావాలనే జాతీయవాదుల ఆకాంక్షతో సాగిన విమోచన ఉద్యమాన్ని, ఆ తరువాత కూడా కొనసాగిన కమ్యూనిస్టుల సాయుధ పోరాటంతో పూర్తిగా కలిపేయడం అంటే చరిత్రను కలగాపులగం చేయడమే కాకుండా, నిజాం వ్యతిరేకంగా భారత జాతీయ భావజాలంతో పోరాడిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులను అవమానించడమే అని వారు మండిపడ్డారు.

1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లోకి వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వ అధికారిక చరిత్ర కూడా సెప్టెంబర్ 17, 1948న హైదరాబాద్ రాష్ట్రం భారత యూనియన్‌లో విలీనం అయినట్లు నమోదు చేసిందని, "సెప్టెంబర్ 17ను 'విలీన దినం', 'ప్రజా పాలన దినం' అంటూ పేర్లు మార్చడం ద్వారా చరిత్రలోని అసలు భావాన్ని పలుచన చేయలేరని, పేరు మార్చినంత మాత్రాన చరిత్ర మారదని, తెలంగాణ ప్రజల రక్తంతో రాసిన చరిత్రను ఏ రాజకీయ పార్టీకి నచ్చినట్లు మార్చే హక్కు లేదు" అని వారు అన్నారు.

ఓటు బ్యాంకు కోసం చరిత్రను వక్రీకరించడం మానుకోవాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం నాటి జాతీయవాదుల త్యాగాలను పక్కన పెట్టి సెప్టెంబర్ 17 చారిత్రక



ప్రాధాన్యతను నీరుగార్చే ప్రయత్నం చేస్తోందని వారు ఆరోపించారు. ప్రజా పాలన పేరుతో చారిత్రక దినోత్సవాన్ని మరుగునపరచే ప్రయత్నం చేయడం ప్రజా పాలన కాదని, చరిత్రపై రాజకీయ ప్రయోగమని, తెలంగాణ విమోచన చరిత్రను ప్రజల నుంచి దాచే ప్రయత్నాలు ఎంత చేసినా అవి సఫలం కావు అని వారు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం 2024 నుంచి సెప్టెంబర్ 17ను ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించిందని, సాయుధ పోరాటాన్ని విమోచన ఉద్యమానికి ప్రత్యామ్నాయంగా చూపడం సరికాదని, అయితే ఆ చరిత్రను ఆధారంగా చేసుకుని సెప్టెంబర్ 17 విమోచన ఘట్టానికి మొత్తం కీర్తిని ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టబెట్టడం చారిత్రక వాస్తవాలను వక్రీకరించడమే అని, తెలంగాణ సాయుధ పోరాటం 1946 నుంచి 1951 వరకు సాగిన ప్రత్యేక రాజకీయ - సామాజిక ఉద్యమం. నిజాన్ని చెప్పడానికి ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని అన్నారు. పరకాల, భైరాన్‌పల్లి వంటి వీరగాథలు పాఠ్యాంశాల్లో ఉండాలని, తెలంగాణ విముక్తి కోసం ప్రాణత్యాగాలు చేసిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధులు, సామాన్య ప్రజల వీరగాథలను పాఠ్యపుస్తకాలలో సమగ్రంగా చేర్చాలని బీజేపీ డిమాండ్ చేస్తోందన్నారు. పరకాల, భైరాన్‌పల్లి వంటి ఘటనలు కేవలం గత చరిత్ర కాదని తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకలని, నేటి యువతకు నిజాం నిరంకుశత్వం, రజాకార్ల దమనకాండ, జాతీయవాదుల ప్రతిఘటన, భారత సైన్యం నిర్వహించిన చర్య, హైదరాబాద్ భారత యూనియన్‌లో చేరిన పరిణామాలను వాస్తవ ఆధారాలతో బోధించాల్సిన అవసరం ఉందన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా తెలంగాణలో పత్రికా రచయితలు, సామాజిక కార్యకర్తలు, జాతీయవాదులు, రైతులు, సాధారణ ప్రజలు వివిధ రూపాల్లో పోరాడారని, చరిత్రను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆయన సూచించారు. హైదరాబాద్ రాష్ట్రంలో నిజాం పాలన 1948 సెప్టెంబర్ 17 వరకు కొనసాగి, ఆ తరువాత భారత యూనియన్‌లో భాగమైనట్లు అధికారిక జిల్లా చరిత్ర కూడా నమోదు చేస్తోందని అన్నారు.

బీజేపీ డిమాండ్లు...

1. సెప్టెంబర్ 17ను అధికారికంగా "తెలంగాణ విమోచన దినోత్సవం"గా నిర్వహించాలి.

2. హైదరాబాద్ విమోచన ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటం---రెండింటి చరిత్రను వేర్వేరుగా, వాస్తవ ఆధారాలతో పాఠ్యాంశాల్లో చేర్చాలి.

3. పరకాల, భైరాన్‌పల్లి తదితర చారిత్రక ఘటనలను నేటి తరానికి తెలియజేయాలి.

4. నిజాం, రజాకార్ల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తించి అధికారికంగా స్మరించాలి.

5. సెప్టెంబర్ 17 చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించడం, ఒకే రాజకీయ సిద్ధాంతానికి కట్టిపడేయడం మానుకోవాలి.

ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, కందిమల్ల మహేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా కార్యదర్శి పొనుగోటి వెంకట్ రావు, ఐ.టి ఇంచార్జ్ ఆడెపు వెంకటేష్, మీడియా కన్వీనర్ అంకాల జనార్ధన్, బిజెపి నాయకులు బైరి మురలీకృష్ణ, కనుకుంట్ల రంజిత్ కుమార్, ఎరుకల రఘునారెడ్డి, బైరి శ్యాంసుందర్, బండి సాంబయ్య యాదవ్, సంగని జగదీశ్వర్, అంబాల రాంగోపాల్, గోగీకర్ అనిల్, జిల్లా మోర్చా అధ్యక్షులు టెకుమట్ల రేణుక, మదాసు రాజు, కూచన క్రాంతి కుమార్, విఠల్ దాసు బోరహ, మహమ్మద్ రఫీ, రేపల్లె స్వర్ణజ, కొమకుల నాగరాజు, సుంకరి రాజు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

**ఆర్థిక పరమైన ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలకు పెద్ద పీట.**

**పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులకు అండగా కల్యాణ లక్ష్మి పథకం.**

**కల్యాణ లక్ష్మి పథకం ద్వారా లక్షా 116రూపాయల ఆర్థిక సహాయం.**

**నిరుపేదల ఆరోగ్యానికి ఆర్థిక భరోసా కల్పిస్తున్న ప్రభుత్వం.**

**వచ్చే వర్షాకాలం నాటికి జఫర్ గడ్ కు గోదావరి జలాలు తీసుకువస్తా.**

జాఫర్గడ్ :- పేద ప్రజల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.

జఫర్గడ్ మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి - షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా జఫర్గడ్ మండలం, ఐనవోలు మండలం వెంకటాపూర్, గర్నేపల్లి గ్రామాలకు సంబంధించిన 42మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు 42లక్షల 04వేల 872రూపాయల చెక్కులను అలాగే 32 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 13లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు.

అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని అన్నారు. రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు, సన్నాలకు బోనస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహ అవసరాలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం పంపిణి, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు వంటి అనేక సంక్షేమ పథకాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూనే పేద వర్గాల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఎక్కువ నిధులు తీసుకు వస్తున్న నియోజకవర్గం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం అని తెలిపారు. నియోజకవర్గంలో నెలకు సుమారు 150కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ ద్వారా 50కుటుంబాలకు ఎల్ఓసిల ద్వారా కోటి రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వెల్లడించారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స కోసం వైద్య ఖర్చులకు ఆర్థికంగా



ఇబ్బంది పడుతున్న పేద వర్గాలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు. గ్రామాలలో ప్రజా ప్రతినిధులు వైద్యం చేయించుకునేందుకు ఇబ్బంది పడే పేద ప్రజలకు ఎల్ఓసిల ద్వారా, వైద్యం చేయించుకున్న వారికి సిఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించే ప్రయత్నం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గతంలో కంటే ఎక్కువగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఎల్ నీనో ప్రభావంతో దేశ వ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులలో కరువు ఏర్పడిందని వెల్లడించారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో మాత్రం దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా కరువు ప్రభావం కనిపించకుండా రిజర్వాయర్ల నుండి కాలువల ద్వారా సాగు నీరు అందిస్తున్నట్లు వివరించారు. వచ్చే వర్షాకాలం నాటికి 6గా, 7గా కాలువలు పూర్తి చేసి జఫర్గడ్ కు గోదావరి జలాలు తీసుకువస్తానని హామీ ఇచ్చారు.





ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, తహసీల్దార్, ఎంపిడివో, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్ కోతలతో రైతుల గగ్గోలు



ఊట్కూర్, సెప్టెంబర్ 15: హామీలు ఘనం.. అమలు మాత్రం శూన్యం అన్నట్లుగా నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండలంలో విద్యుత్ పరిస్థితి తయారైందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటలకు సాగునీరు అందించాల్సిన సమయంలో విద్యుత్ కోతలతో రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని మండిపడ్డారు. గంటల తరబడి కరెంట్ కోసం ఎదురుచూస్తూ పంటలను కాపాడుకునే పరిస్థితి లేదంటూ మంగళవారం ఊట్కూర్ చెక్‌పోస్టు ప్రధాన రహదారిపై రైతులు ధర్నాకు దిగారు. 4 గంటల విద్యుత్ సరఫరా చేస్తామన్న హామీ ఏమైంది? అని రైతులు ప్రభుత్వాన్ని నిలదీశారు.

కరెంట్ కోతలతో వ్యవసాయ బోర్లు, మోటార్లు పనిచేయక పంటలకు నీరందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికొచ్చే దశలో విద్యుత్ సమస్యతో నష్టపోవాల్సి వస్తోందని వాపోయారు.

రైతుల ధర్నాకు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కోరం శివరాజ్ రెడ్డి, తరుణ్, ప్రేమ్ సుధాకర్ మద్దతు ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలు పరిష్కారం కాకపోగా కొత్త ఇబ్బందులు ఎదురవుతున్నాయని విమర్శించారు. రైతులకు నిరంతర విద్యుత్ అందిస్తామని చెప్పి.. ఇప్పుడు గంటల తరబడి కోతలు విధించడం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని మండిపడ్డారు. ప్రచారంలో ఇచ్చిన హామీలకు, క్షేత్రస్థాయిలో పరిస్థితులకు పొంతన లేకుండా పోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంటకు నీరు కావాల్సిన వేళ కరెంట్ కోసం రోడ్డెక్కాల్సిన దుస్థితి ఎందుకొచ్చిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి విద్యుత్ కోతలను తక్షణమే నిలిపివేసి, వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అభిలాష్ రెడ్డి, షేక్ షమీ, ఒబేదుర్ రహ్మాన్, భరత్ రెడ్డి పాల్గొన్నారు. ధర్నాతో మక్తల్, నారాయణపేట వైపు వెళ్ళే వాహనాలు నిలిచి ప్రయాణికులు ఇబ్బందులకు గురయ్యారు.

## ముసుగుల్లో వచ్చిన వారెవరు..

**- సైఫాబాద్ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేయాలి**
**-శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్**

సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పీఆర్వో, పీఏపై దుండగుల దాడినిక మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ముసుగులు ధరించిన వ్యక్తులు పోలీస్ స్టేషన్‌లోకి వచ్చి దాడి చేయడం పోలీసు వ్యవస్థకే సిగ్గుచేటు అని విమర్శించారు. ఈ ఘటనపై తక్షణమే స్పందించి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్‌స్టేషన్‌లోనే ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి యత్నించారన్న ఆరోపణలు రావడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. పండగ రోజున విచారణ కోసం కేటీఆర్ పీఆర్వో, పీఏను సైఫాబాద్ పోలీస్‌స్టేషన్‌కు పిలిపించిన సమయంలో సాయంత్రం సుమారు 6.30 గంటలకు దాదాపు 15 మంది ముసుగులు ధరించిన వ్యక్తులు ఇంటరాగేషన్ రూమ్‌లోకి వెళ్లి దాడికి యత్నించారని శ్రీనివాస్‌గౌడ్ ఆరోపించారు. అక్కడే ఉన్న బీఆర్ఎస్ లీగల్ టీం సభ్యులు వారిని గుర్తించి అడ్డుకోవడంతో సదరు వ్యక్తులు అక్కడి నుంచి పారిపోయారని తెలిపారు. జుఞవఝబఅజవ దీతీఖఅఎష్త్ర

పోలీస్‌స్టేషన్‌లోకి ముసుగులు ధరించి వచ్చి దాడికి ప్రయత్నించాల్సిన అవసరం ఏమొచ్చిందని శ్రీనివాస్‌గౌడ్ ప్రశ్నించారు. వారి వెనుక ఎవరున్నారు? వారికి ఎవరి మద్దతు ఉంది? అనే విషయాలను దర్యాప్తులో తేల్చాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాసంఘాలు, ఉద్యమ నాయకులు, ప్రజాప్రతినిధులపై జరిగిన దాడులను ఈ ఘటన గుర్తు చేస్తోందని వ్యాఖ్యానించారు. ఘటన జరిగిన సమయంలో పోలీస్‌స్టేషన్‌లో ఉన్న ప్రతి వ్యక్తి వివరాలను సేకరించాలని డిమాండ్ చేశారు. పోలీస్‌స్టేషన్‌లోని సీసీటీవీ కెమెరాల పూర్తి ఫుటేజ్‌ను ఎలాంటి మార్పులు లేకుండా భద్రపరచాలని, అవసరమైన దర్యాప్తు సంస్థలకు అందుబాటులో ఉంచాలని కోరారు. సీసీటీవీ దృశ్యాలు, ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలు,

ఇతర ఆధారాలను పరిశీలించి ఘటనకు సంబంధించిన వాస్తవాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందన్నారు. హోంశాఖను కూడా నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఘటనపై స్పందించి సమగ్ర దర్యాప్తునకు ఆదేశించాలని శ్రీనివాస్‌గౌడ్ కోరారు. పోలీస్‌స్టేషన్‌లో జరిగిన ఘటనపై ఎలాంటి అనుమానాలకు తావులేకుండా పారదర్శకంగా దర్యాప్తు నిర్వహించాలని అన్నారు. ముసుగులు ధరించి వచ్చిన వ్యక్తులు ఎవరో గుర్తించి, ఘటన వెనుక ఉన్న వారిని వెలుగులోకి తీసుకురావడంతో పాటు బాధ్యులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఒక్క క్లిక్‌తో పలు రకాల సేవలు

## అందుబాటులోకి హైడ్రా వెబ్‌సైట్..




హైదారాబాద్, సెప్టెంబర్ 12

హైదరాబాద్ నగరంలో విపత్తు నిర్వహణ, చెరువుల పరిరక్షణ, ఆస్తుల రక్షణకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేందుకు హైడ్రా కీలక అడుగు వేసింది. హైడ్రా అధికారిక వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. హైడ్రా కమిషనర్ రంగనాథ్ శుక్రవారం కొత్త పోర్టల్‌ను ప్రారంభించారు. హైడ్రా అందిస్తున్న సేవలు, కార్యకలాపాలు, అత్యవసర సహాయం, వాతావరణ పరిస్థితులు, చెరువులు, భూములు, అధికార పరిధి తదితర వివరాలను ఇక ప్రజలు ఒకే వేదికపై తెలుసుకునే అవకాశం కల్పించారు. పోర్టల్‌లో చెరువుల హద్దులు, కాలువల వివరాలు, ప్రభుత్వ భూములు, విపత్తు నిర్వహణకు సంబంధించిన సమాచారం అందుబాటులో ఉంటుంది. హైడ్రా చేపడుతున్న కార్యకలాపాలు, అధికారిక ప్రకటనలు, క్షేత్రస్థాయి కార్యక్రమాలు, చెరువుల పునరుద్ధరణ వివరాలను కూడా ప్రజలు తెలుసుకోవచ్చు. హైడ్రా 24 గంటల అత్యవసర హెల్ప్‌లైన్ 1070ను పోర్టల్‌లో ప్రత్యేకంగా అందుబాటులో ఉంచింది. చెట్లు కూలడం, అగ్ని ప్రమాదాలు, రహదారులపై నీరు నిలవడం, వరదలు, సహాయక చర్యలు లేదా ఇతర విపత్తు పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రజలు ఈ నంబర్‌కు సమాచారం అందించవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించేందుకు ఇది ఉపయోగపడనుంది. ఫైర్ సేఫ్టీ ఎన్‌వోసీల కోసం కూడా పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పించారు. భవన యజమానులు, నిర్మాణదారులు దరఖాస్తు సమర్పించడంతోపాటు అది ఏ దశలో ఉందో తెలుసుకోవచ్చు. అధికారులు ప్రత్యేక డ్యాష్‌బోర్డు ద్వారా దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకునే వీలుంది. భారీ వర్షాలు, వరదల సమయంలో నీరు నిలిచే ప్రాంతాలను ముందుగానే గుర్తించేందుకు పోర్టల్‌లో ప్రత్యేక మ్యాప్‌లను అందుబాటులో ఉంచారు. జీహెచ్ఎంసీ, సీఎంసీ, ఎంఎంసీ పరిధిలోని వాటర్‌లాగింగ్, వరద ప్రభావిత ప్రాంతాలను వేర్వేరుగా పరిశీలించవచ్చు. దీంతో వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిన ప్రాంతాలపై ప్రజలకు అవగాహన పెరగనుంది. పోర్టల్‌లో లైవ్ రైన్‌ఫాల్ మ్యాప్స్, రోజువారీ వర్షపాతం వివరాలు, వాతావరణ అంచనాలు, హైదరాబాద్ డాప్లర్ రాడార్ సమాచారం అందుబాటులో ఉంటుంది. ముఖ్యంగా భారీ వర్షాల సమయంలో తాజా పరిస్థితులను తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడనుంది. హైడ్రా వెబ్‌సైట్ నుంచి హెచ్ఎండీఏ లేక్స్ పోర్టల్‌కు నేరుగా వెళ్లే అవకాశం కల్పించారు. చెరువులు, జలాశయాలకు సంబంది.ంచిన ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ వివరాలను పరిశీలించ ˇవచ్చు. చెరువుల పరిసరాల్లో నిర్మాణాలు చేపట్టే ముందు వర్తించే నిబంధనలను తెలుసుకోవడానికి ఈ సమాచారం ఉపయోగపడుతుంది. తెలంగాణ ప్రభుత్వ భూ భారతి పోర్టల్‌కు కూడా హైడ్రా వెబ్‌సైట్‌లో నేరుగా లింక్ ఇచ్చారు. భూమి కొనుగోలు లేదా ఇతర లావాదేవీలకు ముందు సర్వే నంబర్, పట్టాదారు వివరాల ఆధారంగా అందుబాటులో ఉన్న భూ రికార్డులను పరిశీలించుకునే అవకాశం ఉంటుంది. హైడ్రా పునరుద్ధరించిన చెరువులు, చేపట్టిన పరిరక్షణ కార్యక్రమాలు, క్షేత్రస్థాయి పనులకు సంబంధించిన తాజా సమాచారాన్ని కూడా పోర్టల్‌లో పొందుపరిచారు. వార్తలు, ఫ్లాష్ న్యూస్, ఫోటోలు, వీడియోల ద్వారా హైడ్రా కార్యకలాపాలను ప్రజలు తెలుసుకోవచ్చు.

# బీఆర్ఎస్ మాక్ అసెంబ్లీ...

**తెలంగాణ భవన్‌లో 'నమూనా అసెంబ్లీ' నిర్వహణ**

**కొండా సురేఖ తొలగింపుపై తలసాని తీవ్ర సెటైర్లు**

**సీఎం రేవంత్ రెడ్డిని లక్ష్యంగానూ వ్యంగ్యాస్త్రాలు**

**100 రోజుల హామీల అమలుపైనా చురకలు**

హైదారాబాద్, సెప్టెంబర్ 12: కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని బీఆర్ఎస్ పార్టీ విమర్శనాస్త్రాలు సంధిఒచింది. తమ ఎమ్మెల్యేలను అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో 'మాక్ అసెంబ్లీ' నిర్వహించారు. ఈ వేదిక ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై, ప్రభుత్వ హామీల అమలుపై బీఆర్ఎస్ నేతలు తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఈ మాక్ అసెంబ్లీలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు స్పీకర్‌గా వ్యవహరించగా, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్యమంత్రి పాత్రను పోషించి రేవంత్ రెడ్డిని అనుకరిస్తూ మాట్లాడారు. ఇటీవల మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగించిన అంశాన్ని ప్రస్తావిస్తూ, "కొండా సురేఖ కుమార్తె నా గురించి మాట్లాడినందుకే ఢిల్లీకి వెళ్లి, మూడు రోజులు ఉండి, ఆమెను (సురేఖను) అణచివేసి వచ్చాను. బీసీ బిడ్డనైన నేను సీఎం అయ్యాక, ఆమెను కేబినెట్ నుంచి తీసేయక ఏం చేయగలను?" అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రకటించిన 100 రోజుల హామీలపైనా తలసాని చురకలంటించారు. "100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం కానీ, ఏ 100 రోజుల్లో అని చెప్పామా? ఢిల్లీలో మాకూ కొన్ని ఇబ్బందులు ఉంటాయి కదా" అంటూ ఎద్దేవా చేశారు. తమ పార్టీ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల ప్రవర్తన, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆరోగ్యంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేసిన వ్యాఖ్యలపై చర్చకు



పట్టుబట్టినందుకు గాను, సెప్టెంబర్ 9న కేటీఆర్ తో సహా 22 మంది ఎమ్మెల్యేలను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ సస్పెండ్ చేశారు. ఈ సస్పెన్షన్‌కు నిరసనగానే బీఆర్ఎస్ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. కేటీఆర్‌తో పాటు ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్న ఈ వేదికపై, ప్రభుత్వం చర్చకు అనుమతించని ప్రజా సమస్యలను ప్రస్తావిస్తూ ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు.

# 2022 నాటి ఉద్యోగాల నోటిఫికేషన్ రద్దు

**నిరుద్యోగులకు టీజీపీఎస్సీ షాక్..**

**త్వరలోనే కొత్త నోటిఫికేషన్ విడుదల**

హైదారాబాద్, సెప్టెంబర్ 12

: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( టీజీపీఎస్సీ ) బిగ్ అలర్ట్ ఇచ్చింది. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీకి సంబంధించి 2022లో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. మొత్తం 544 ఖాళీల భర్తీకి ఇచ్చిన ఈ నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు కమిషన్ వెబ్‌నోట్ ద్వారా వెల్లడించింది. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 2022 డిసెంబర్ 31వ తేదీన కాలేజియేట్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్‌లోని అసిస్టెంట్ ప్రొఫెసర్లు (లెక్చరర్లు), ఫిజికల్ డైరెక్టర్లు, లైబ్రేరియన్ పోస్టుల భర్తీ కోసం బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా మొత్తం 544 ఖాళీలను భర్తీ చేయాలని నిర్ణయించారు. అయితే ఈ నోటిఫికేషన్‌కు సంబంధించిన వివిధ అంశాలపై కమిషన్ సుదీర్ఘంగా చర్చించింది. అన్ని పరిస్థితులను సమగ్రంగా పరిశీలించిన తర్వాత 33/2022 బ్రీఫ్ నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని నిర్ణయించినట్లు తాజాగా టీజీపీఎస్సీ ప్రకటించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో ఈ పోస్టుల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ స్పష్టం చేసింది. కొత్త నోటిఫికేషన్‌ను ప్రస్తుత నిబంధనలు, రోస్టర్ పాయింట్లు, రిజర్వేషన్ విధానాలకు అనుగుణంగా రూపొందించే అవకాశం ఉంది. కమిషన్ వెబ్‌నోట్ ప్రకారం.. 2022 డిసెంబర్ 31వ తేదీన జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ నంబర్ 33/2022ను తక్షణమే రద్దు చేశారు. 544 ఖాళీలకు సంబంధించిన ఈ నోటిఫికేషన్ ఇక చెల్లుబాటు కాదని అభ్యర్థులు గుర్తించాలని కమిషన్ సూచించింది. పాత నోటిఫికేషన్ రద్దు కావడంతో గతంలో జారీ చేసిన బ్రీఫ్ నోటిఫికేషన్ ఆధారంగా నియామక ప్రక్రియ కొనసాగదని అభ్యర్థులు గమనించాలి

. కొత్త నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అందులో పేర్కొనే పోస్టుల సంఖ్య, అర్హతలు, వయోపరిమితి, రిజర్వేషన్లు, దరఖాస్తు తేదీలు, ఎంపిక విధానం వంటి వివరాలను అభ్యర్థులు తప్పనిసరిగా పరిశీలించాలి. కొత్త నోటిఫికేషన్‌ను త్వరలోనే విడుదల చేయనున్నట్లు టీజీపీఎస్సీ తన వెబ్‌నోట్‌లో పేర్కొంది. దీంతో డిగ్రీ కాలేజీ లెక్చరర్, ఫిజికల్ డైరెక్టర్, లైబ్రేరియన్ పోస్టుల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు కొత్త ప్రకటన కోసం వేచి చూడాల్సి ఉంటుంది.

## 21వేల పానీపురిలతో 13 అడుగుల ఎత్తైన గణేశుడు



పుణె: దేశవ్యాప్తంగా గణేశ్ నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. రకరకాల వినాయకుడి విగ్రహాలుఅలరిస్తున్నాయి. మహారాష్ట్రలోని పుణెలో గణేశోత్సవం సందర్భంగా పానీపురిలతో ఓ భారీ వినాయకుడిని చేశారు. ఆ గణేశుడు ప్రస్తుతం ఆన్‌లైన్‌లో వైరల్ అవుతున్నాడు. పుణెలోని ఎఫ్‌సీ రోడ్డులో ఉన్న గణేశ్ బేల్ షాపు ఓనర్లు పానీపురీలతో వినాయకుడిని రూపొందించారు. ఆ గణపతి 13 అడుగుల ఎత్తు ఉన్నాడు. సుమారు 21వేల పానీపురిలతో లంబోదరుడిని డిజైన్ చేశారు. రూపేశ్, దినేశ్ గుద్మేవర్ అనే ఇద్దరు కలిసి ఆ విఘ్నేశ్వరుడిని రూపొందించారు. ఎకో ఫ్రెండ్లీ రూపంలో ఈ వక్రతుండుడిని నిర్మించారు. నిమజ్జనం చేయడానికి బదులుగా 21వేల పానీపురిలతో ఆర్గానిక్ ఫెర్టిలైజర్‌ను తయారు చేయనున్నారు.




## బాక్సాఫీస్ వద్ద 'మండాడి' మేనియా..

తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదలైన స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'మండాడి' (మీఱఅఝఎఱ) బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. సుహాస్, సూరి ప్రధాన పాత్రల్లో టాలెంటెడ్ డైరెక్టర్ మతిమారన్ పుగళేంది తెరకెక్కించిన ఈ చిత్రం, విడుదలై కేవలం ఐదు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.65 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించి ట్రేడ్ వర్గాలను విస్మయానికి గురిచేసింది. బోట్ రేసింగ్ నేపథ్యంతో సాగే వినూత్న కథాంశం, అద్భుతమైన యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకులను థియేటర్లకు క్యూ కట్టేలా చేస్తున్నాయి.

అయితే ఈ సినిమా కమర్షియల్ విజయంతో పాటు, దీని డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌కు సంబంధించిన న్యూస్ ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. రూ.45 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రముఖ ఓటీటీ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్ (చీవ్‌టశ్రీఱఞ) డిజిటల్ హక్కులను సొంతం చేసుకుంది. అయితే, ఈ డీల్ వెనుక ఒక ఆసక్తికరమైన బాక్సాఫీస్ లింక్ ఒప్పందం ఉన్నట్లు తెలుస్తోంది. మొదట నిర్మాత ఎల్రెడ్ కుమార్ రూ.25 కోట్లు డిమాండ్ చేయగా, నెట్‌ఫ్లిక్స్ రూ.15 కోట్లు మాత్రమే ఇవ్వడానికి ముందుకొచ్చింది.దీంతో ఇరువర్గాల మధ్య ఒక వినూత్న షరతుతో కూడిన ఒప్పందం కుదిరింది. సినిమా వసూళ్ల ఆధారంగా పారితోషికం పెరిగేలా ప్లాన్ చేశారు. బాక్సాఫీస్ వద్ద సినిమా రూ.50 కోట్లు దాటితే రూ.30 కోట్లు, అలాగే రూ.60 కోట్ల నుంచి రూ.80 కోట్ల మధ్య వసూలు చేస్తే ఏకంగా రూ.40 కోట్లు చెల్లించేలా ఒప్పందం కుదిరింది. ప్రస్తుతం ఈ చిత్రం ఐదు రోజుల్లోనే రూ.65 కోట్ల మార్క్‌ను అందుకోవడంతో, నెట్‌ఫ్లిక్స్ రూ.40 కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెట్టిన బడ్జెట్‌లో సగానికి పైగా కేవలం ఓటీటీ హక్కుల ద్వారానే వెనక్కి వస్తుండటంతో నిర్మాతకు ఇది అసలు సిసలు జాక్‌పాట్ అని చెప్పవచ్చు. ఇదే జోరు కొనసాగితే 'మండాడి' త్వరలోనే వంద కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయంగా కనిపిస్తోంది.

## కియారా--సిద్ధార్థ్ మధ్య నిజంగానే విభేదాలా?



బాలీవుడ్‌లో ఎంతో క్రేజ్ ఉన్న జంటల్లో కియారా అద్వానీ, సిద్ధార్థ్ మల్హోత్రా జంట కూడా ఒకటి. ప్రేమలో పడిన ఈ ఇద్దరూ ఆ తర్వాత వివాహ బంధంతో ఒక్కటయ్యారు. పెళ్లి తర్వాత కూడా వీరికి సంబంధించిన ప్రతి విషయం అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తూనే ఉంది. అయితే తాజాగా ఈ జంట గురించి సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వైరల్ అవుతుండటం చర్చనీయాంశంగా మారింది. కియారా, సిద్ధార్థ్ మధ్య కొంతకాలంగా విభేదాలు వచ్చాయని, ఇద్దరి మధ్య దూరం పెరిగిందని, చివరకు విడాకుల దిశగా వెళ్తున్నారంటూ కొన్ని కథనాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ముఖ్యంగా కియారా నటించిన 'టాక్సిక్' సినిమా కారణంగానే వీరి మధ్య గొడవలు మొదలయ్యాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో అసలు ఈ వార్తల్లో ఎంత నిజం ఉందనే చర్చ మొదలైంది.

# విడుదలకి సిద్ధమైన 'మిస్సింగ్ మేఘన'..

టాలీవుడ్ పరిశ్రమలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న వైవిధ్యభరితమైన చిత్రం "మిస్సింగ్ మేఘన". ఫస్ట్ కాపి మూవీస్ మరియు కేడి అండ్ కో బ్యానర్లపై పంచమర్తి నరేష్ బాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి వాచస్పతి దర్శకత్వం వహించారు. రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 18న గ్రాండ్ గా థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ తాజాగా ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత ఘనంగా నిర్వహించింది. ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి చిత్ర యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు



ఈ వేడుకలో సినిమాకు సంబంధించిన విశేషాలను చిత్ర బృందం ఎంతో ఉత్సాహంగా పంచుకుంది. ముందుగా తంత్ర చిత్ర దర్శకుడు శ్రీనివాస్ గోపిశెట్టి మాట్లాడుతూ, తన స్నేహితుడైన వాసు (వాచస్పతి) దర్శకత్వంలో నరేష్ బాబు నిర్మాతగా వస్తున్న ఈ చిత్రం ఘనవిజయం సాధించి అందరికీ మంచి పేరు తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. నటుడు ధనుష్ రఘుముద్రి మాట్లాడుతూ, ఫస్ట్ కాపీస్ బ్యానరే తనకు గుర్తింపునిచ్చిందని, అదే బ్యానర్ నుంచి వస్తున్న ఈ సినిమాను ప్రేక్షకులందరూ సెప్టెంబర్ 18న థియేటర్లలో తిలకించి విజయవంతం చేయాలని కోరారు.సింగర్ సాకేత్ మాట్లాడుతూ, ఈ చిత్రంలోని పాటలు మరియు విజువల్స్ అద్భుతంగా వచ్చాయని, సినిమాకు సపోర్ట్ చేస్తున్న పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రముఖ నటుడు గోపరాజు రమణ మాట్లాడుతూ, దర్శకుడు వాచస్పతి ఒక మంచి కుటుంబ కథను అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే జోనర్స్ తో ఎంతో ఆసక్తికరమైన మలుపులతో తెరకెక్కించారని ప్రశంసించారు. సంగీత దర్శకుడు ఆర్.ఆర్. ధృవన్ మాట్లాడుతూ, ఈ చిత్రానికి పనిచేయడం ఒక చక్కని అనుభూతినిచ్చిందని, బెక్కం వేణుగోపాల్ సహకారంతో మంచి పాటలు అందించడం జరిగిందని తెలిపారుప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ మాట్లాడుతూ, ఈ సినిమాను తాను చూశానని, చాలా ఇంట్రెస్టింగ్ గా ఉండటంతో తాను కూడా సపోర్ట్ చేయడానికి ముందుకు వచ్చానని చెప్పారు. అంకిత్, రామ్ కార్తీక్ ల నటన ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని ఆయన కొనియాడారు. దర్శకుడు వాచస్పతి మాట్లాడుతూ, కథే ఈ చిత్ర విజలానికి ప్రధాన బలమని, టీమ్ అందరి సపోర్ట్ తో ఈ సినిమాను అద్భుతమైన ప్రమోషన్స్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపార హీరో రామ్ కార్తీక్ మాట్లాడుతూ, తన తొలి చిత్రం నుంచి తనకు మద్దతుగా నిలుస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ చిత్రంలో సంగీతం, పాటలు ప్రేక్షకులను ఎంతగానో అలరిస్తాయని, బెక్కం వేణుగోపాల్ మరియు ముఖ్య అతిథి దామోదర్ ప్రసాద్ అందించిన ప్రోత్సాహం ఎప్పటికీ మరువలేనని పేర్కొన్నారు. నటుడు అంకిత్ కొయ్య మాట్లాడుతూ, సుదీర్ఘ విరామం తర్వాత మీడియా ముందుకు రావడం సంతోషంగా ఉందని, మీడియా సహాయసహకారాలతో ఈ సినిమా బిగ్గెస్ట్ హిట్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ నిర్మాత దామోదర్ ప్రసాద్ మాట్లాడుతూ, హీరో రామ్ కార్తీక్ పై ఉన్న నమ్మకంతోనే తాను ఈ వేడుకకు వచ్చానని తెలిపారు. ఒక నిర్మాతకు సినిమా విడుదల వరకు కాన్ఫిడెన్స్ చాలా అవసరమని, సినిమా అంటే కేవలం డబ్బు మాత్రమే కాదని కొందరి జీవితాలని ఆయన అన్నారు. చిన్న సినిమాలను ప్రేక్షకులు, మీడియా ఎప్పుడూ ఆదరించాలని, సెప్టెంబర్ 18న వస్తున్న ఈ కంటెంట్ రిచ్ మూవీ కచ్చితంగా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ చిత్రంలో రామ్ కార్తీక్, అమ్ము అభిరామి, వైదిక సెంజాలియా, అంకిత్ కొయ్య, గోపరాజు రమణ, వెంప కాశి, కౌశిక్, మహిపాల్, రుచిత, నళిని, శ్రీనివాస్, అజీమ్, పండు తదితరులు నటించారు. సాంకేతిక వర్గం విషయానికి వస్తే.. నిర్మాతగా పంచమర్తి నరేష్ బాబు, సహ నిర్మాతగా దివెళా శ్రీనివాస్ రావ్, దర్శకత్వం వాచస్పతి, కథ థ స్క్రీన్‌ప్లే వనరాజ్, సంభాషణలు వెంకట్ బద్దిగం, సంగీతం ఆర్.ఆర్.ధృవన్, ఛాయాగ్రహణం శామ్. కె. నాయుడు, ఎడిటింగ్ బసవా వ్యవహరించారు. సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.

## అక్టోబర్ 2న గ్రాండ్‌గా ప్రేక్షకుల ముందుకు రానున్న 'అనకాపల్లి' చిత్రం!




భవ్య శ్రీ మూవీ మేకర్స్ మరియు నక్కిన నెరేటివ్స్ పతాకాలపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న రా అండ్ రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'అనకాపల్లి' సినిమా విడుదలకు సర్వం సిద్ధమైంది. అక్టోబర్ 2వ తేదీన ఈ చిత్రాన్ని అత్యంత భారీ స్థాయిలో గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చిత్రంలో నటుడిగా, నిర్మాతగా ప్రముఖ దర్శకుడు త్రినాథరావు నక్కిన మరియు కాంద్రేగుల నాయుడు కీలక పాత్రలు పోషిస్తూ నిర్మాణ బాధ్యతలు కూడా నిర్మించారు. విక్రమ్ సహిదేవ్, సంధ్యా వశిష్ట, తారక్ పొన్నప్ప ప్రధాన తారాగణంగా నటిస్తున్న ఈ సినిమాకు ఖగేష్ తమ్మినేని దర్శకత్వం వహించారు. కాంద్రేగుల కుమార్ రాజా కో-ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తూ, కథ మరియు స్క్రీన్‌ప్లే రూపకల్పనలో తన వంతు సహకారం అందించారు.ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, ట్రైలర్ మరియు పాటలు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందనను రాబట్టి సినిమాపై భారీ అంచనాలను క్రియేట్ చేశాయి. ముఖ్యంగా, కొద్ది రోజుల క్రితం అనకాపల్లి స్థానిక ప్రజల కోసం ప్రత్యేకంగా నిర్వహించిన ప్రీమియర్ షోకు విశేషమైన స్పందన లభించింది. సినిమా చూసిన స్థానిక ప్రజలు చిత్ర యూనిట్‌కు బ్రహ్మరథం పట్టడంతో మేకర్స్‌లో జోష్ మరింత పెరిగింది. ఈ క్రమంలోనే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని విడుదల చేసిన సరికొత్త రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాపై క్యూరిసిటీని రెట్టింపు చేసింది. కేవలం తెలుగులోనే కాకుండా, తమిళ భాషలోనూ ఈ సినిమాను ఒకేసారి భారీ ఎత్తున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలైన మైత్రి మూవీ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్‌పి మరియు పూర్వి డిస్ట్రిబ్యూషన్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని థియేటర్లలోకి తీసుకువస్తున్నాయి. టెక్నికల్ పరంగా కూడా ఈ సినిమా అత్యున్నత ప్రమాణాలతో తెరకెక్కింది. మాయా.వి సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీకృష్ణ అట్లూరి ఎడిటర్‌గా వ్యవహరించారు. విజయవంతమైన డైరెక్టర్ త్రినాధరావు నక్కిన అందించిన కథ, స్క్రీన్‌ప్లే ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలవనుండగా, ఉదయ్ భాగవతుల అందించిన మాటలు ప్రత్యేక ఆకర్షణగా మారనున్నాయి. దేవ్ జండ్ సంగీతం సమకూరుస్తుండగా, అనంత శ్రీరామ్, కెకె, గణేష్ సలాది, రాంబాబు గోశాల, తేజ గొర్లె వంటి ప్రముఖులు సాహిత్యమందించారు.

## విక్రమ్ కొత్త సినిమా 'పవర్ హౌస్'

### టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియో విడుదల!




కోలీవుడ్ స్టార్ హీరో చీయన్ విక్రమ్ (జష్ట్రఱఝఱఅ ఎఱఅఎ్ఝఎ) నటిస్తున్న తాజా చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. వినాయక చవితి కానుకగా మేకర్స్ ఈ సినిమాకు సంబంధించిన టైటిల్ అనౌన్స్‌మెంట్ వీడియోను విడుదల చేశారు. విక్రమ్ కెరీర్‌లో 63వ సినిమాగా వస్తున్న ఈ చిత్రానికి 'పవర్ హౌస్' (ూశీషవతీ -ఎశీబంవ) అనే టైటిల్‌ను ఖరారు చేశారు. 'ఇరు ముగన్' వంటి సక్సెస్ ఫుల్ సినిమా తర్వాత విక్రమ్, దర్శకుడు ఆనంద్ శంకర్ (ూఅఝఅస ూష్ట్రఝఅఎఝతీ) కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ హైప్ ఏర్పడింది. విడుదలైన టైటిల్ ప్రోమో చాలా ఆసక్తికరంగా సాగింది. ఇందులో విక్రమ్ ఒక సాధారణ వెడ్డింగ్ క్యాటరర్‌గా తన కుటుంబంతో సరదాగా కనిపిస్తూనే, మరోవైపు తనలోని డార్క్ అండ్ వయొలెంట్ షేడ్‌ను చూపించి ఆకట్టుకున్నారు. స్టోరేజ్ రూమ్‌లో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడి కట్టేసి ఉండడం ఈ టీజర్‌లోని ప్రధాన హైలైట్‌గా నిలిచింది.

ఈ చిత్రంలో ఊర్వశి, విటీవీ గణేష్, రియా షిబు తదితరులు కీలక పాత్రలు పోషిస్తుండగా, సంతోష్ నారాయణన్ (ూఝత్ష్ట్రశీంష్ట్ర చీఝతీఝఝఝఅ) సంగీతం అందిస్తున్నారు. ఈ టైటిల్ ప్రోమోను బట్టి సినిమాను 2027లో థియేటర్లలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ వెల్లడించారు. త్వరలోనే తెలుగు వెర్షన్‌కు సంబంధించిన పూర్తి వివరాలు అధికారికంగా రానున్నాయి.